క్లుప్తంగా

నేడు వెల్దుర్తి మండలంలో ఎమ్మెల్యే పర్యటన

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం ఆరోగ్య మహిళా పథకాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు ఎంపీపీ స్వరూప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

అడ్మిషన్లకు నేడే ఆఖరు

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో 6 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు బుధవారం ఆఖరు రోజని మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ విఠల్‌నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా తరగతిలో ప్రవేశ పరీక్ష కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కేసీఆర్ కిట్ అందజేత



కేసీఆర్ కిట్‌ను అందిస్తున్న ప్రజాప్రతినిధులు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని ప్రభుత్వ ఆస్పత్రిలో నార్మల్ డెలవరీ అయిన మహిళకు ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటలక్ష్మి మంగళవారం కేసీఆర్ కిట్‌ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆస్పత్రి సిబ్బంది నార్మల్ డెలవరీ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్సు పావని, ఏఎస్ఎం అనిత, ల్యాబ్ టెక్నీషియన్ నర్సింలు, పగడయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు టేక్మాల్‌కు ఎమ్మెల్యే రాక

టేక్మాల్(మెదక్): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలం కేంద్రం టేక్మాల్‌లోని ఆరోగ్య ఉపకేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమ ప్రారంభోత్సవానికి అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ హాజరుకానున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 11 గంటలకు ఉంటుందని మండలంలోని మహిళలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. అనంతరం హజరత్ షాహిద్ అల్లా దర్గాలో నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించనున్నారు. ఎమ్మెల్యే కార్యక్రమానికి అన్ని గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సదరం క్యాంపునకు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దశంకరంపేట(మెదక్): మార్చి నెలకు సంబంధించి సదరం క్యాంపుకు వెళ్లే దివ్యాంగులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ రఫిక్ ఉన్నీసా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరం ధృవీకరణ పత్రం కోసం ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని వారికి కేటాయించిన తేదీల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల లోగా హాజరుకావాలన్నారు. దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంఈఓ

దుబ్బాకరూరల్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి తెలిపారు. మండలంలోని తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. విద్యకు పేదరికం అడ్డుకాకూడదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కరశర్మ, ఎంఈఓ ప్రభుదాస్, సర్పంచ్ మంజులబాల్‌నర్సుగౌడ్, మహేశ్‌రెడ్డి, మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు తిరుపతి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరం



చెక్కు అందిస్తున్న అహ్మద్

మిరుదొడ్డి(దుబ్బాక): నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందని కో–ఆప్షన్ మెంబర్ ఎండీ.అహ్మద్ అన్నారు. మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన రేహాన్ బేగంకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మంగళవారం అందించారు. ఉపసర్పంచ్ దిలీప్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్, మల్లయ్య, నాగరాజు, నితిన్ పాల్గొన్నారు.



నర్సాపూర్: రంగులు చల్లుకుంటున్న యువకులు



చిలప్‌చెడ్(నర్సాపూర్): రాందాస్‌గూడలో..



పాపన్నపేట(మెదక్): మండల కేంద్రంలో..

హుషారుగా రంగుల హోలీ

జిల్లా వ్యాప్తంగా మంగళవారం ప్రజలు హోలీని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆయా పార్టీల నాయకులు,యువతీ యువకులు, చిన్నారులు, మహిళలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయం నుంచి రంగుల్లో మునిగి తేలారు. గుంపులు గుంపులుగా ఏర్పడి రంగులు చల్లుకున్నారు.



రేగోడ్(మెదక్): మండల కేంద్రంలో..



నిజాంపేట(మెదక్): వెంకటపూర్(కె)లో..



అల్లాదుర్గం(మెదక్): బహిరన్‌దిబ్బ గ్రామంలో ..



కొల్చారం (నర్సాపూర్): రంగంపేటలో..



పెద్దశంకరంపేట(మెదక్): కోలాటం ఆడుతున్న దృశ్యం



టేక్మాల్(మెదక్): బొడ్మట్‌పల్లిలో ..



కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రంలో..



పెద్దశంకరంపేటలో..



కొల్చారం (నర్సాపూర్): మండల కేంద్రంలో..



చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలో..



తూప్రాన్: వెంకటాపూర్‌లో..



రామాయంపేట(మెదక్): నార్సింగిలో..



మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో..



శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలో..



మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలో..

ఘనంగా సంగమేశ్వరస్వామి ఉత్సవాలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కొట్టాలలో సంగమేశ్వరస్వామి ఆలయ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జాతరలో భాగంగా మంగళవారం హోలీ సందర్భంగా ఆలయంలోని శివలింగానికి ఆలయ అర్చకుడు తమ్మలి శ్రీహరి ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద బండ్లను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరహరి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా, ఉపసర్పంచ్ మాధవారెడ్డి, వెల్మకన్న సర్పంచ్ రాజేందర్, నాయకులు గౌరీరెడ్డి, అశోక్, రమేశ్‌గౌడ్, రాయగిరి, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.



జాతరలో బండ్లను ఊరేగిస్తున్న భక్తులు

ఆనందయ్య జాతర



రథోత్సవంలో మహిళలు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని బేగంపేట ఆనందయ్య మఠంలో ఆనందయ్య జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన స్వామి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. రథోత్సవం, అన్నపూజ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న బ్రాహ్మణులు

వైభవంగా హోమం

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని మర్పడ్గలో గల విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో పాల్గుణ పౌర్ణమిని పురస్కరించుకొని క్షేత్రం నిర్వాహకుడు చెప్పెల హరినాథశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గణపతి పూజ, స్వస్తిహవచనంతో పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. విజయ దుర్గా మాతకు, సంతాన మల్లికార్జున స్వామికి విశేష అర్చనలు నిర్వహించారు. అనంతరం నవావరణ హవనం, పూర్ణాహుతి నిర్వహించారు. సుహాసినులు సామూహిక లలితా సహస్రనామ పారాయణం చేశారు. హోలీ పండగ సందర్భంగా క్షేత్రంకు భక్తులు పోటెత్తారు.

కనుల పండువగా బొడ్రాయి ప్రతిష్ఠోత్సవాలు



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని గిరాయిపల్లి గ్రామంలో మల్లికార్జునస్వామి సహిత నవగ్రహ బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు కనుల పండువగా సాగుతున్నాయి. సర్పంచ్ కాసపురం సంజీవరెడ్డి అధ్యక్షతన బ్రాహ్మణులు అజయ్‌చార్యుల మంత్రోచ్చారణల మధ్య మంగళవారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ, నవగ్రహ ఆరాధన, ఆంజనేయస్వామి చందనోత్సవం ఫల, పుష్ప, ధన ధాన్య, శయ్యాధిమాసాలు, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, పూర్ణాహుతి, తీర్థ గోష్ఠి తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. బుధవారం ఉదయం 7.55 నిమిషాలకు బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తామని సర్పంచ్ సంజీవరెడ్డి తెలిపారు.

ఆలయ గోపుర నిర్మాణానికి విరాళం

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని లకుడారం మధిర కాకులగడ్డలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. సర్పంచ్ దంపతులు కందూరి కనకవ్వ ఐలయ్యలు పెద్దమ్మ ఆలయంపై ఏర్పాటు చేసే గోపురం నిర్మాణానికి అయిన రూ.2.50లక్షలను ముదిరాజ్ కులస్తులకు మంగళవారం అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలో వివిధ కుల సంఘాల ఆలయాల నిర్మాణాలకు తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం నాయకులు కంకణాల పెద్ద కిష్టయ్య, తోడేటి కనకయ్య, లస్కర్ కనకయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



నగదు అందిస్తున్న సర్పంచ్ దంపతులు

కౌడిపల్లిలో ఆధ్యాత్మిక శోభ

- పూర్తయిన ఆంజనేయస్వామి, పోచమ్మ, ఎల్లమ్మ ఆలయాలు
- ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సొంత నిధులతో నిర్మాణం

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లి ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతోంది. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సొంత నిధులతో స్వగ్రామం కౌడిపల్లిలో ఆలయ నిర్మాణాలకు పూనుకున్నారు.

రామాలయంతో మొదలు..

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి స్వగ్రామం కౌడిపల్లి. 30ఏళ్ల క్రితం గ్రామంలో శ్రీ అభయసీతా రామాలయం నిర్మాణానికి భూమిని దానం చేశారు. ఆలయ నిర్మాణంలో పాలుపంచుకొని ఉత్సవాలు చేయిస్తున్నారు. ఎమ్మెల్యే అయిన తర్వాత గ్రామంలో ఆంజనేయస్వామి, పోచమ్మదేవి ఆలయాలు శిథిలావస్థలో ఉండగా, వాటిని ఆధునిక హంగులతో నిర్మించారు. ఎల్లమ్మ ఆలయం సైతం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. దీంతో విగ్రహ ప్రతిష్ఠ జరగనుంది. దీంతో పాటు మినీట్యాంక్ బండ్ చెరువుకట్టపై కట్టమైసమ్మ ఆలయం, ప్రకృతి వనం వద్ద బట్టమ్మదేవి ఆలయం నిర్మాణ పనులు జరగుతున్నాయి. శివాలయం నిర్మాణానికి మాధవానందసరస్వతీ స్వామి ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. దీంతోపాటు గంగమ్మ, ఊరడమ్మదేవి ఆలయాలను నిర్మించనున్నారు. బొడ్డురాయి సైతం ప్రతిష్ఠించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.



కౌడిపల్లిలో ఉత్సవాలకు సిద్ధమైన ఆంజనేయస్వామి ఆలయం

8, 9, 10న యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ

ఈనెల 8, 9, 10వ తేదీల్లో ఆంజనేయస్వామి, పోచమ్మ, ఎల్లమ్మ ఆలయాల్లో యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు జరుగనున్నాయి. ఉత్సవాలల్లో భాగంగా 8న గోపూజ, గురుపూజ, గణపతి పూజ, అగ్నిప్రతిష్ఠ, 9న స్థాపిత దేవత మంటప పూజ, ధాన్యాదివాసం, ఫల, పుష్పదివాసం, 10న మాధవానందసరస్వతీ స్వామి ఆధ్వర్యంలో యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

నా వంతు సాయంగా..

దైవానుగ్రహంతోనే నేను ఎమ్మెల్యే అయ్యా. దైవానుగ్రహంతోనే ఆలయాలను నిర్మిస్తున్నా. ప్రస్తుతం సొంత నిధులతో పాటు స్నేహితులతో కలిసి ఆలయాలను నిర్మిస్తున్నాం. ఆలయ నిర్మాణంతో పాటు దూపదీప నైవేద్యం, నిత్యపూజలు జరిగేలా చర్యలు తీసుకుంటాం.

– మదన్‌రెడ్డి, ఎమ్మెల్యే నర్సాపూర్